# తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర వెలకట్టలేనిది

**త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా లీగల్ సెల్‌ల ఏర్పాటు**

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్**

వరంగల్ లీగల్, అక్టోబర్ 4 : తెలంగాణ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర వెలకట్టలేనిదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. బుధవారం హనుమకొండలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా లీగల్ సెల్ సమావేశంలో చీఫ్ విప్ వినయ భాస్కర్‌తో కలిసి ఆయన ప్రసంగించారు. రాబోయే ఎన్నికల్లో విపక్షాలు అనేక అవకతవకలకు పాల్పడే అవకాశం ఉందని, చట్టం తెలిసిన న్యాయవాదులు ఈ ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేయాలని కోరారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా లీగల్ సెల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉద్యమంలో, పార్టీ కోసం కృషిచేసిన న్యాయవాదులకు సరైన అవకాశాలు కల్పించే బాధ్యత తనదేనన్నారు. కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది, రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు సోమా భరత్, కల్యాణ్‌రావు, వరంగల్ న్యాయవాదులు ముద్దసాని సహోదర్‌రెడ్డి, వద్దిరాజు వెంకటేశ్వరరావు, గణేశ్, ప్రభుత్వ ప్లీడర్ శ్యామ్‌సుందర్‌రావు, సోమేశ్వరరావు, బైరపాక జయకర్, నీలా శ్రీధర్‌రావు, అంజయ్య, అన్నమనేని అనిల్ చందర్‌రావు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## 'మల్లికాంబ'లో హైడ్రోథెరపీ యూనిట్ ప్రారంభం



హైడ్రోథెరపీ యూనిట్ ప్రారంభిస్తున్న వినోద్‌కుమార్

హనుమకొండ చౌరస్తా : హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక దివ్యాంగులైన చిన్నారుల్లో మస్తిష్క పక్షవాతం కలిగినవారి అవసరార్థం ప్రతిమ హాస్పిటల్స్ సహకారంతో హైడ్రోథెరపీ యూనిట్‌ని రాష్ట్ర ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ప్రారంభించారు. ప్రతిమ ఫౌండేషన్ ద్వారా ఎన్నో రకాల సహాయ సహకారాల్లో భాగంగా బుధవారం పిల్లల డెవలప్‌మెంట్ కోసం థెరపీ యూనిట్‌ని కట్టించి అందించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పిల్లలు ఆధార్‌కార్డు, ప్రభుత్వ పింఛన్ అందుకోలేకపోతున్నారని, వెంటనే అధికారులతో మాట్లాడి పిల్లలందరికీ పింఛన్ అందేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో ప్రతిమ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ బోయినపల్లి ప్రతీక్, బాలల పరిరక్షణ సమితి చైర్మన్ అనిల్‌చందర్‌రావు, నాగమణి, వసుధ, డీసీపీవో సంతోష్, మల్లికాంబ నిర్వాహకులు బండా రామలీల, సదానందం, ప్రొఫెసర్ పద్మ, కోదం కల్యాణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతరాయం లేని విద్యుత్ అందించాలి

**ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు**



పద్మాక్షి ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న గోపాల్‌రావు

న్యూశాయంపేట, అక్టోబర్ 4 : వచ్చే బతుకమ్మ ఉత్సవాలను పురస్కరించుకుని వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్‌ను అందించాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాలరావు అధికారులకు ఆదేశించారు. నగరంలోని పద్మాక్షి దేవాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ బతుకమ్మ, దసరా ఉత్సవాలకు విద్యుత్ అంతరాయం కలుగకుండా లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు సరిగ్గా ఉండేలా చూడాలన్నారు. మరమ్మతు అవసరం ఉన్న చోట వెంటనే చేయాలని ఆదేశించారు. ఆయన వెంట హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి, డీఈ(ఐటీ) కే అనిల్‌కుమార్, ఏడీఈ పీ మల్లికార్జున్, ఏఈ అనూష, ఎల్ఐ మహేందర్‌రెడ్డి, ఎల్ఎం వినయ్ ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో విద్యార్థిని ప్రతిభ



విద్యార్థిని మౌటం సంగీతను అభినందిస్తున్న ఎంఈవో రాంకిషన్‌రాజు

కమలాపూర్, అక్టోబర్ 4 : మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని మౌటం సంగీత రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కాంస్య పతకం సాధించినట్లు ఎంఈవో రాంకిషన్ రాజు బుధవారం తెలిపారు. ఈ నెల 1న కరీంనగర్ స్పోర్ట్స్ పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సంగీత హామర్ త్రోలో కాంస్య పతకం సాధించినట్లు పేర్కొన్నారు. కాగా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చిన సంగీతను ఉపాధ్యాయులు ఎండీ అబ్దుల్లా, రంగనాథ్, రమేశ్, సంజీవరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, పండరి వాసు, నీలాదేవి, సౌందర్య, రజిత, సారయ్య అభినందించారు.

# ప్రధాని మోదీవి దిగజారుడు మాటలు

- నిజామాబాద్ సభలో వ్యాఖ్యలు సిగ్గుచేటు
- స్థాయి.. హోదా మరిచి మాట్లాడడం తగదు
- ప్రధానిగా తెలంగాణకు ఏం చేశారో చెప్పాలి
- అడుగడుగునా రాష్ట్రంపై విషం కక్కడమే పనా?
- తీవ్రస్థాయిలో మండిపడిన ఎమ్మెల్సీ కడియం శ్రీహరి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

జనగామ, అక్టోబర్ 4(నమస్తే తెలంగాణ) : ప్ర ధానమంత్రి నరేంద్రమోదీ తన స్థాయి.. హోదాను మరిచి రాజకీయాల కోసం నిజామాబాద్ సభలో ఒక బఫూన్.. జోకర్‌గా మాట్లాడటం సిగ్గుచేటని ఎమ్మెల్సీ, స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. జనగామలోని జిల్లా పార్టీ కార్యాలయంలో జడ్పీచైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్లుగా ప్రధానిగా తెలంగాణలోనీ భాగస్వామ్యం చూపించు.. అడుగడుగునా రాష్ట్ర ఏర్పాటును అవహేళన చేస్తున్నావ్..ప్రజలను కించపరుస్తున్నావ్..ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అవమానించేలా మాట్లాడుతున్నావని మండిపడ్డా రు. ప్రధాని హోదాలో తెలంగాణకు పెండింగ్ ప్రా జెక్టులు ప్రకటిస్తారని.. నిధులు మంజూరు చేస్తారని ఆశపడితే దానికి భిన్నంగా తెలంగాణ సమా జాన్ని అగౌరపరిచేలా.. కేసీఆర్‌ను అవమాన పరి చేలా మాట్లాడడం జుగుప్సాకరం.. ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని కడియం పిలుపునిచ్చారు. ప్రధాని, సీఎం ముఖాముఖీ మాట్లాడుకునే సందర్భంలో చాలా చర్చకు వస్తా య్.. వాటిని రాజకీయానికి ఉపయోగించుకో వడం నీచమని అన్నారు. కేటీఆర్‌ను సీఎం చేయాలని ప్రజలు అనుకుంటే అడ్డుకోవడం నీ అయ్య నుంచి కూడా కాదు మోదీ అని కడియం ఘాటుగా స్పందించారు. మోదీకి సిగ్గుంటే..మనిషి వైతే విభజన హామీలను తొక్కిపట్టి.. ఎందుకు వాటిని తొమ్మిదేళ్లుగా ఎందుకు నెరవేర్చలేదు..? ఈ పదేళ్ల ప్రధానిగా నువ్వు తెలంగాణకు ఒరగబెట్టింది ఏంటి? కొత్త రాష్ట్రం అభివృద్ధిలో నీ భాగ స్వా మ్యం ఏది? ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కోసం కనీసం సర్వే అయినా చేయించావా? బయ్యారం స్టీల్ ప్రయ త్నం జరిగిందా? కనీసం దానిపై అధ్యయనం చేశారా? ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు వద్ద గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటును పెండింగ్‌లో పెట్టి..ఆంధ్రాలో ముందే ఇచ్చావ్ కదా? అన్నారు. జాకారం వద్ద ట్రైబల్ యూనివర్సిటీకి సరిపడా భూములు అప్పగించి నా పదేళ్లుగా ఎందుకు పెండింగ్‌లో పెట్టావ్.. ? పోలవరా నికి ఇచ్చి కాళేశ్వరానికి జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదు అని కడియం ప్రశ్నించారు.

**ఓట్లు అడగడానికి బీజేపీకి సిగ్గుండాలి..**

బీజేపీ వాళ్లకు ఓట్లు అడగానికి సిగ్గ ఉందా? నైతికత ఉందా.. అడుగడుగునా తెలంగాణను అవమానిస్తున్న ఇలాంటి పార్టీ మనకు అవసర మా? అని కడియం ధ్వజమెత్తారు. బీజేపీ నేతల కు నిజంగా చీము నెత్తురు ఉంటే.. తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఏ మొఖం పెట్టుకొని వస్తున్నారు.. మీ పార్టీ ప్రధాని స్థాయి, హోదా మరిచిపోయి.. నీచ రాజకీయాలతో జోకర్, బఫూన్ టైపులో చేసిన హావభావాలు చూస్తే సిగ్గేస్తుందన్నారు. దళిత, మైనారిటీ వ్యతి రేక, తెలంగాణ, రైతాంగ వ్యతిరేక బీజేపీని తెలం గాణ ప్రజలు తరిమికొట్టాలి.. కేసీఆర్ చేతిలోనే రాష్ట్రం సుభిక్షంగా సురక్షితంగా.. ఆయనే శ్రీరామ రక్ష అని.. ముచ్చటగా మూడోసారి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు నిర్ణయం తీసుకున్నారని కడియం శ్రీహరి స్పష్టం చేశారు. సమావేశంలో లింగాలఘనపురం జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, కోమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ సెవెల్లి సంపత్, బీఆర్‌ఎస్ నాయ కులు చిట్ల ఉపేందర్‌రెడ్డి, పోకల శివకుమార్, ముసిగుంపుల ఆంజనేయులు ఉన్నారు.

# బతుకమ్మ చీరెలతో గౌరవం

**చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**



వరంగల్ : మహిళా సంఘాల సమావేశంలో మట్లాడుతున్న చీఫ్ విప్ దాస్యం

గిర్మాజీపేట, అక్టోబర్ 4: తెలంగాణ ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వ సారెగా ఏటా బతుకమ్మ చీరెలను అందించి గౌరవిస్తున్నారని చీఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. బుధవారం 29వ డివిజన్‌లోని మున్సిపల్ కమ్యూనిటీ హాల్‌లో గ్రేటర్ ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా మేయర్ గుండు సుధారాణితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. బతుకమ్మ కానుకగా సీఎం కేసీఆర్ తెలంగాణ ఆడపడుచులకు చీరెలను అందజేస్తున్నారన్నారు. మేయర్ సుధారాణి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుపెట్టుకొని ఆదరించాలని కోరారు. పండుగకు ముందుగానే చీరెలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నగరంలో నల్లా కనెక్షన్లు కూడా ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్, టీఎంసీ రమేశ్, సీవోలు రజిత, రాజ్‌కుమార్, టీఎన్జీవో అధ్యక్షుడు ఆకుల రాజేందర్, 29వ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్, కల్పలతా సూపర్‌బజార్ వైస్‌చైర్మన్ ఎండీ షఫీ, పూజారి కుమారస్వామి, రాచర్ల జగన్, గట్టు చందు, నక్క జ్యోతి, రాధిక, పరశురాములు, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

**సంఘాలను బలోపేతం చేయాలి**

వరంగల్ : మహిళా సంఘాల బలోపేతంతో ఆర్థిక పురోగతి సాధించాలని చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ సూచించారు. హనుమకొండలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సంఘాల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. సంఘాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సమావేశంలో మెప్మా పీడీ భద్రు నాయక్, టీపీఆర్వో కోలా రాజేశ్‌కుమార్ గౌడ్, డీసీఎం రజితారాణి, ఏడీఎంసీలు సతీశ్, వెంకట్, టీఎంసీలు రమేశ్, సీవోఎస్‌లు రమ, నాగరాజు, ఆర్పీలు పాల్గొన్నారు.

# చదువుతో జీవితంలో ఏదైనా సాధించవచ్చు

- తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు
- కరుణాపురంలో స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమం



విజేతలకు బహుమతులు అందిస్తున్న కృష్ణమోహన్‌రావు



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ధర్మసాగర్, అక్టోబర్ 4 : చదువుతో జీవితంలో ఏదైనా సాధించవచ్చని, పేదరికం శాశ్వతం కాదని, ప్రతిభే శాశ్వతమని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. కరుణాపురంలోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాల ప్రాంగణంలో మూడు రోజులుగా జరుగుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి బాలికల స్పోర్ట్స్‌మీట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులు నిర్వహించిన లాంగ్ మార్చ్‌లో పాల్గొని, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ మేధోవంతమైన యువతకు ఎంజేపీలు బాసటగా నిలుస్తున్నాయన్నారు. ఎంజేపీలు ఆధునిక దేవాలయాలుగా విరాజిల్లుతున్నాయని తెలిపారు. జిజ్ఞాసకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు గొప్పగా ఉందన్నారు. క్రీడలు శరీరదారుఢ్యతకు, ఏకగ్రాతకు దోహదం చేస్తాయన్నారు. కాగా, ఈ క్రీడోత్సవాలలో 18 పాఠశాలలు, 65 జూనియర్ కళాశాలలకు చెందిన 870 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రఘునాథపల్లి, కరుణాపురం ఎంజేపీ ప్రిన్సిపాల్ బ్రహ్మం, సర్పంచ్ అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**అతిపెద్ద క్రీస్తు మందిరాన్ని నిర్మించడం అభినందనీయం**

ఆసియాలోనే అతిపెద్ద క్రీస్తు మందిరాన్ని కరుణాపురంలో నిర్మించడం చాలా గొప్ప విషయమని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళభరణం కృష్ణమోహన్ రావు అన్నారు. ధర్మసాగర్ మండలం కరుణాపురంలో ఇటీవల నూతనంగా నిర్మించిన క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సొసైటీ ఆఫ్ క్రైస్ట్, క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు సంగాల పాల్సన్‌రాజ్ కృషిని అభినందించారు. చర్చి విశిష్టతను గురించి సొసైటీ జనరల్ సెక్రటరీ డాక్టర్ జయప్రకాశ్ వారికి వివరించారు.